# Tara Government College sangareddy

(Autonomous)

Name of the student: P. Shyam Prasad

**Achievement: Ascended Mt. Kilimanjaro in September 2019**



## కిలిమంజారో పర్వతారోహణకు విద్యార్థి ఎంపిక



విద్యార్థి శ్యాం ప్రసాద్‌కు చెక్కును అందజేస్తున్న తార కళాశాల ప్రిన్సిపాల్ చంద్ర ముఖర్జీ

**సంగారెడ్డి అర్బన్, జూలై 31:** సంగారెడ్డిలోని తార ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన బీకామ్ తృతీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థి శ్యాంప్రసాద్ టాంజానియాలోని కిలిమంజారో పర్వతారోహణకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ చంద్రముఖర్జీ బుధవారం తెలిపారు. కమిషనర్ ఆఫ్ కాలేజియేట్ ఎడ్యుకేషన్ ఆర్డర్ ప్రకారం ఆగస్ 7న మొదలయ్యే పర్వతారోహణకు రూ.2 లక్షలను మంజూరు చేసినట్లు ఆమె వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థి శ్యాంప్రసాద్‌కు చెక్కును అందజేశారు. కళాశాల విద్యార్థి కిలిమంజారో పర్వతారోహణకు ఎంపిక కావడం కళాశాలకే గర్వ కారణమని ఆమె కొనియాడారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ శ్రీధర్, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

**NSS Volunteer Shyam Prasad, B,Com., selected for International Mountaineering Programme to climb Mount Kilimanjaro, Africa**



## పర్వతారోహణకు ఎంపికైన విద్యార్థికి ఆర్థిక సహాయం



చెక్కు అందజేస్తున్న ప్రిన్సిపల్ చంద్రముఖర్జి

**సంగారెడ్డి టౌన్, న్యూస్‌టుడే:** కిలిమంజారో పర్వతారోహణకు తమ కళాశాలకు చెందిన బీకాం తృతీయ సంవత్సరం విద్యార్థి శ్యాంప్రసాద్ ఎంపికయ్యారని తారా ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపల్ చంద్రముఖర్జి పేర్కొన్నారు. బుధవారం పర్వతారోహణకు సంబంధించి అయ్యే ఖర్చులకు గానూ కళాశాల విద్యాశాఖ ద్వారా మంజూరైన రూ.2లక్షల ఆర్థిక సాయాన్ని ఆమె చెక్కు రూపంలో అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. తమ కళాశాలకు చెందిన విద్యార్థి కిలిమంజారో పర్వతారోహణకు ఎంపిక కావడం గర్వకారణమన్నారు. ఆగస్టు 7 నుంచి పర్వతారోహణ ప్రారంభమవుతుందని తెలిపారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ శ్రీధర్, అధ్యాపకులు పాల్గొన్నారు.

### పాలనాధికారికి కృతజ్ఞతలు

కిలిమంజారో పర్వతారోహణకు కళాశాల విద్యాశాఖ కమిషనర్‌తో మాట్లాడి అవసరమైన సాయాన్ని మంజూరు చేయించినందుకు పాలనాధికారి హనుమంతరావును స్థానిక తారా ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థి శ్యాంప్రసాద్ కలిసి మొక్కను అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పాలనాధికారి మాట్లాడుతూ పర్వతారోహణ విజయవంతంగా పూర్తిచేసి జిల్లాకు గుర్తింపు తీసుకురావాలని సూచించారు.



## విద్యార్థికి ఆర్థికసాయం

**కిలిమంజారో పర్వతారోహణకు ఎంపికైన శ్యాంప్రసాద్**



శ్యాం ప్రసాద్‌కు చెక్కును అందజేస్తున్న కళాశాల ప్రిన్సిపాల్ చంద్రముఖర్జి

**కొండాపూర్(సంగారెడ్డి):** కిలిమంజారో పర్వతారోహణకు ఎంపికై న తారా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బీకాం తృతీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థి శ్యాం ప్రసాద్‌కు కళాశాల తరఫున రూ 2 లక్షలను మంజూరు చేశామని కళాశాల ప్రిన్సిపాల్ డా. చంద్రముఖర్జి తెలిపారు.ఈ మేరకు బుధవారం విద్యార్థి శ్యాంప్రసాద్‌ను అభినందించారు. తమ కళాశాల విద్యార్థి కిలిమంజారో పర్వతారోహణకు ఎంపిక కావడం చాలా సంతోషంగా వుందని, భవిష్యత్‌లో మరిన్ని పర్వతాలను అధిరోహించి కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. విద్యార్థిని అభినందించిన వారిలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ శ్రీధర్, అధ్యాపకులు విశ్వేశ్వర శర్మ, అభిజిత్, జగదీశ్వర్, మనోజ్‌కుమార్, శివదీప్తి, అనిల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## కిలిమంజారో పర్వతారోహణకు తారా విద్యార్థి

**సంగారెడ్డి చౌరస్తా:** ప్రపంచంలో ఎత్తైనా కిలిమంజారో పర్వతారోహణకు స్థానిక తారా ప్రభుత్వ కళాశాలకు చెందిన విద్యార్థి ఎంపికయ్యాడు. ఈ మేరకు బుధవారం పర్వతారోహణకు ఎంపికైన విద్యార్థికి ఆ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చంద్రముఖర్జీ రూ. 2లక్షల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ టాంజానియాలోని కిలిమంజారో పర్వతారోహణకు తమ కళాశాలలో బీకాం తృతీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థి శ్యాంప్రసాద్ ఎంపికైనందుకు సంతోషంగా ఉందన్నారు. రాష్ట్రం నుంచి కిలిమంజారా పర్వతారోహణకు ఎంపికైనా విద్యార్థిని ఆమె అభినందించారు. కలెక్టర్ ఎం. హనుమంతరావు ఉన్నత విద్యాశాఖ కమిషనర్ నవీన్‌మిట్టల్‌ను ఒప్పించడం ద్వారా శ్యాంప్రసాద్‌కు రూ. 2లక్షల చెక్కును ఖర్చుల కోసం అందించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ శ్రీధర్, అధ్యాపకులు విశ్వేశ్వరశర్మ, అభిజిత్, జగదీశ్వర్, మనోజ్ కుమార్, ప్రవీన, శివదీప్తి, అనిల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.